విజయం.. సమష్టి కృషికి నిదర్శనం: మంత్రి సుభాష్



అభినందన సభలో మాట్లాడుతున్న మంత్రి సుభాష్

రామచంద్రపురం: మున్సిపల్, ప్రాదేశిక ఎన్నికల్లో సాధించిన విజయాలు కూటమి సమష్టి కృషికి నిదర్శనమని మంత్రి వాసంశెట్టి సుభాష్ వ్యాఖ్యానించారు. జిల్లా తెదేపా అధ్యక్షుడు గుత్తుల సాయి, ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజుతో పాటు పలువురు కూటమి నాయకులు సోమవారం మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. కూటమి పార్టీలు ఐక్యంగా, సమన్వయంతో త్వరలో జరిగే పంచాయతీ ఎన్నికల్లోనూ విజయం సాధించేలా పనిచేయాలని మంత్రి కోరారు.

OFFICE OF THE DISTRICT BLINDNESS CONTROL SOCIETY
Dr. B.R.AMBEDKAR KONASEEMA DISTRICT

R.c.No.SPL.2026-27/School Children/DBCS/KNS Dated:10-11-2026

SHORT TENDER NOTIFICATION

The sealed tenders are invited from the standard agencies manufacturers and registered suppliers for supply of School Children Spectacles.

The Tender application forms will be issued from Dt: 10-11-2026 to Dt: 16-11-2026 upto 1:00 PM at DISTRICT BLINDNESS CONTROL SOCIETY (DBCS), O/o The District Medical & Health Officer, MUMMIDIVARAM, Dr. B.R.AMBEDKAR KONASEEMA DISTRICT. Date Opening of Tenders: 20-11-2026, at 5:00 PM at Collector Office, Amalapuram, Dr. B.R.Ambedkar Konaseema District. Cost of Tenders application is Rs.3,000/- (Three Thousand Rupees Only) EMD amount Rs.25,000/- (Twenty Five Thousand Rupees Only) REFUNDABLE per Bidder to be paid through Demand Draft in Favour of The **District Medical & Health Officer,** For Further details O/o DBCS, Contact: 63034 59494, 79895 56185.

District Programme Manager, DBCS	District Medical and Health Officer Vice Chairman, DBCS.	District Collector Chairman, DBCS

Dr. B.R.Ambedkar Konaseema District

సర్పంచిగా పోటీచేసేవారికి ఇవి తప్పనిసరి

మీ కోసం

పెద్దాపురం: గ్రామ పంచాయతీ సర్పంచి ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు విధిగా వీటిని సిద్ధం చేసుకుని ఉంచుకోవాలి. ఇందులో ఏదిలేకపోయినా నామపత్రం తిరస్కరణకు గురవుతుంది.

అర్హతలు: పోటీ చేసే అభ్యర్థి వయసు 21 సంవత్సరాలు నిండి ఉండాలి. పంచాయతీ ఓటర్ల జాబితాలో పేరు ఉండాలి. ప్రభుత్వ ఉద్యోగి పోటీ చేయకూడదు.

కావాల్సిన పత్రాలు: నామపత్రం(ఫారం-3)ను ఆర్వో వద్ద తీసుకోవాలి. అభ్యర్థితోపాటు ప్రపోజర్ సంతకాలతో దాఖలు చేయాలి. ఓటరు కార్డు నకలు కాపీపై అభ్యర్థి, ప్రపోజర్‌ది సంతకాలు ఉండాలి. పాస్‌పోర్టు సైజు ఫొటోలు 4 నుంచి 6 కాపీలు. వయసు ధ్రువీకరణ పత్రం, లేదంటే 10వ తరగతి ఉత్తీర్ణత ధ్రువీకరణ పత్రం సమర్పించాలి.

నోడ్యూస్ సర్టిఫికెట్: పంచాయతీ కార్యదర్శి నుంచి పంచాయతీకి ఎలాంటి పన్ను బకాయిలు లేవని ధ్రువీకరణ పత్రం సమర్పించాలి.

అఫిడవిట్/ప్రమాణ పత్రం: నేరచరిత్ర, ఆస్తులు, అప్పులు, చదువులు, పిల్లల వివరాలతో ఇద్దరు సాక్షుల సంతకాలు ఉండాలి.

డిపాజిట్ రసీదు: సర్పంచికి జనరల్ అభ్యర్థులకు రూ.3 వేలు, ఎస్సీ, ఎస్టీ, బీసీలు రూ.1500 డిపాజిట్ చెల్లించాలి.

● ప్రపోజర్ అదే గ్రామ పంచాయతీలో ఓటరుగా ఉండాలి. నామపత్రాన్ని అభ్యర్థి స్వయంగా లేదా ప్రపోజర్ ద్వారానే ఇవ్వాలి. ఒక అభ్యర్థి ఒకటి నుంచి నాలుగు సెట్ల వరకు నామపత్రాలు దాఖలు చేసుకోవచ్చు. ఒక సెట్‌లో పొరపాటు వచ్చినా ఇంకొకటి ఉంటుంది.



దీపావళి సందర్భంగా అయినవిల్లి మండలం నల్లచెరువు వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద సహస్ర దీపాలంకరణ. – న్యూస్‌టుడే, కోనసీమ

పుంగనూరు ఆవు, దూడకు రికార్డు ధర

మాచవరంలో రూ.5.30 లక్షలకు విక్రయం

అంబాజీపేట: అంబాజీపేట మండలం మాచవరానికి చెందిన అడబాల ప్రేమ్‌కుమార్ వద్ద ఉండే పుంగనూరు ఆవు, దూడను కలిపి రూ.5.30 లక్షలకు విక్రయించారు. ఇప్పటివరకు ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో ఇదే అత్యధిక ధరగా రికార్డు సాధించిందని ఆయన తెలిపారు. తమిళనాడుకు చెందిన బీవీడీ లిమిటెడ్ సంస్థ అధినేత ప్రసాద్‌కు విక్రయించానని, ఆవు రెండు పూటలా మూడు లీటర్ల చొప్పున పాలు ఇస్తుందన్నారు. ఆవు ఎత్తు 36 అంగుళాలు (3 అడుగులు).



విక్రయించిన ఆవు, దూడతో యజమాని అడబాల ప్రేమ్‌కుమార్

సాఫ్ట్‌వేర్ ఉద్యోగి.. ఎంపీటీసీ విజేత



రాజోలు, న్యూస్‌టుడే : రాజోలు మండలం పొదలాడకు చెందిన **లిఖితపూడి జాయిస్** ప్రాదేశిక ఎన్నికల్లో పొదలాడ ఎంపీటీసీ స్థానం నుంచి వైకాపా తరఫున పోటీ చేసి విజయం సాధించారు. 23ఏళ్ల ఆమె హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు. రాజకీయాలపై ఉన్న ఆసక్తితో ఎన్నికల్లో పోటీ చేశానని, 224 ఓట్ల మెజార్టీతో గెలుపొందడం ఆనందంగా ఉందన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజాసేవ చేస్తానన్నారు.



వాట్సాప్‌లో మనమిత్రకు ఫిర్యాదుతో వృక్షం తొలగింపు..!

రాజోలు, న్యూస్‌టుడే: ఇటీవల తుపాను గాలులకు రాజోలు మండలం వేగివారిపాలెం వినాయకుడి గుడి సమీపంలో నేలకొరిగిన వృక్షాన్ని తొలగించకపోవడంతో రాకపోకలు సాగించేందుకు స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ సమస్యపై గ్రామానికి చెందిన ఓ వ్యక్తి వాట్సాప్‌లో 'మన మిత్ర' నంబరుకు ఫిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించి వృక్షం తొలగించాలని అగ్నిమాపక సిబ్బందిని ఆదేశించారు. సోమవారం దానిని తొలగించడంతో ఇబ్బందులు తొలిగాయి.

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph. 81422 92071.

FINANCIAL SERVICES

రిటైర్డ్ పెన్షనర్లకు, Govt ఉద్యోగస్తులకు మాత్రమే పర్సనల్ ఫైనాన్స్ 50,000 నుండి 5లక్షల వరకు సులభ వాయిదా పద్ధతిలో ఇవ్వబడును. JK FIN, 9396999669.

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

I, Akondi Anantha Lakshmi (Old Name) W/o Akondi Kiran Kumar, D-No 1-183, Gopalapatnam, Thongdangi Mandal, 533406, I Have Change My Name As Akondi Anantha Lakshmi Satyavathi Devi (New Name) Hereafter My Name is known as Akondi Anantha Lakshmi Satyavathi Devi (New Name).

JOBS

Wanted Civil Engineers Qualification: B.Tech/ Diploma, Minimum 5 Years Exp. in Railway Projects. Contact Cell: 63006 30369.

Wanted Technical Person (Polytechnic/B.Tech- Electrical with Basic Knowledge in MS Excel) for Bio Medical Waste Treatment Industry. ✆ 8008483999.

కాకినాడ మెయిన్‌రోడ్‌లోగల మా ఎలక్ట్రానిక్స్ షోరూంలో పనిచేయుటకు 10th చదివిన బాయ్స్, హెల్పర్స్ కావలెను. బాయ్స్ జీతం: 11,500/-, ESI+PF. Contact: 95427 36369, 94947 11544.

EENADU e Classifieds

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను పేషెంట్స్‌ను/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం.జీ: 20k. ✆ 89776 39662, 89776 39663

సేల్స్ ఎగ్జిక్యూటివ్‌లు: రాజమండ్రి, రాజానగరం, సీతానగరం పరిసర ప్రాంతాలలో వీడాల్ లూబ్రికెంట్ ఆయిల్స్ మార్కెటింగ్ చేయుటకు డిగ్రీ చదివి, 4, 5 సం||లు లూబ్రికెంట్ ఆయిల్స్ మరియు స్పేర్‌పార్ట్స్ రంగంలో పనిచేసిన అనుభవం గలవారు కావలెను. మంచి ఆకర్షణీయమైన జీతం, అలవెన్సెస్, PF, ESI, Gratuity, Incentive ఇవ్వబడును. శ్రీ గోపాల్ ఆటోమోటివ్ లిమిటెడ్, కాకినాడ, సెల్: 80085 77055, 94401 56633.

ట్రాక్టర్ మెకానిక్స్: రాజానగరం, జగ్గంపేట, రామచంద్రపురం, తుని, అమలాపురం ఏరియాలలో పనిచేయుటకు ట్రాక్టర్ల రిపేరింగ్ మరియు సర్వీసింగ్‌లో అనుభవం లేదా ఆసక్తి ఉండి 10th లేదా ITI చదువుకున్నవారు కావలెను. మంచి జీతంతో పాటు TA, DA. శ్రీ గోపాల్ ఆటోమోటివ్ లిమిటెడ్, కాకినాడ, సెల్: 80085 77055, 990862 7799

గుంటూరులోని ప్రముఖ కంపెనీ నందు పని చేయుటకు కనీసం 1 సం|| అనుభవం కలిగిన 10వ తరగతి అర్హత గల సెక్యూరిటీ గార్డులు, ఇంటర్‌మీడియెట్ అర్హత గల సూపర్‌వైజర్లు కావలెను. సెక్యూరిటీ గార్డుకు జీతం రూ. 14,000/- & సూపర్‌వైజర్‌కు రూ.15,000/- జీతం ఇవ్వబడును. ఆసక్తి గలవారు సంప్రదించగలరు. Contact Cell: 88865 19121, 7981571333.

★ **నర్సులు(GNM's)** ★ **లేడీ** టైపిస్ట్ ★ కంప్యూటర్ ఆపరేటర్స్ (Male) అర్హత కలిగినవారు ఈ క్రింది అడ్రస్‌కు బయోడేటాతో సంప్రదించగలరు. ప్రగతి హాస్పిటల్, ప్రకాష్ నగర్ మెయిన్‌రోడ్, రాజమండ్రి.

RJY, J.N.రోడ్‌లోని ప్రముఖ కన్‌స్ట్రక్షన్ ఆఫీసులో చేయుటకు ఆఫీస్ బాయ్ కావలెను. Q: 10th, వ: 40 సం||లలోపు, RJY లోకల్‌వారు మాత్రమే. ✆ 91004 64795.

కారు డ్రైవర్ కావలెను. కారు డ్రైవింగ్‌లో అనుభవం కలిగి FORTUNER, BMW కార్లు మొ|| వాటిని నడపగలగాలి. Cont. Cell: 63006 30369.

రాజమండ్రి, కాకినాడ ప్ర||కం||, బ్యాంకుల్లో సెక్యూరిటీ గార్డ్సు & సూపర్‌వైజర్స్, ఫీల్డ్ ఆఫీసర్ కావలెను. జీ|| 12 to 15 వేలు, రూం+భోజ్ సెక్యూరిటీ, దేవిచౌక్, RJY. 93922 69369, 94921 44369

కాకినాడ ప్రముఖ సంస్థలో పని చేయుటకు మార్కెటింగ్ మేనేజర్స్, ఆఫీస్ రిసెప్షన్/ టెలికాలర్ (లేడీ) ఆఫీస్ బాయ్, కార్ డ్రైవర్ కావలెను. సంప్రదించండి Cell: 72860 13999, 76840 00119.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

★ For the Information of Trade & Industry

★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. **6-60** పై|| అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: **8008597607**

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఎన్నికల వేళ వీరవల్లిపాలెంలో ఉద్రిక్తత



కాలిపోతున్న వాహనం

అయినవిల్లి: ఎంపీటీసీ ఎన్నికల ఫలితాలు విడుదలైన తర్వాత వీరవల్లిపాలెం గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఎంపీటీసీ అభ్యర్థిగా కూటమి తరఫున పోటీ చేసిన యర్రంశెట్టి వీరవెంకట సత్యవాణి (జనసేన) విజయం సాధించిన తర్వాత సంబరాలు చేశారు. ఆ సమయంలో తెదేపా కార్యకర్త ద్విచక్ర వాహనానికి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పుపెట్టడంతో పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనపై బాధితుడు దామిశెట్టి సూర్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జ్యోతి తెలిపారు.

కారులో చెలరేగిన మంటలు

దంపతులకు తప్పిన ప్రమాదం



పి.గన్నవరం: రాజవరం-పొదలాడ ర.భ.శాఖ రహదారిలో ప్రయాణిస్తున్న కారులో సోమవారం రాత్రి ఏడు గంటలప్పుడు పి.గన్నవరం మండలం మొండెపులంక వద్ద మంటలు చెలరేగాయి. స్థానికుల వివరాలివి. మామిడికుదురు మండలం అప్పనపల్లికి చెందిన అల్లూరి వెంకటపతిరాజు దంపతులు కారులో రాజమహేంద్రవరం వెళ్లి, అక్కడ పని ముగించుకుని తిరిగి వస్తున్నారు. మొండెపులంక వద్దకు రాగానే కారు ఇంజిన్ భాగం నుంచి మంటలు రావడంతో వెంటనే వాహనాన్ని నిలిపేసి, దంపతులిద్దరూ బయటకు వచ్చేశారు. స్థానికులు స్పందించి మంటలను అదుపు చేశారు. కారు ముందు భాగం దగ్ధమైంది. ఇంజిన్‌లో షార్ట్ సర్క్యూట్‌తో మంటలు ఏర్పడి ఉండొచ్చని స్థానికులు తెలిపారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్ళలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	16,000
పాతకాయ: గండేరా	26,000
గటగట	23,000
కొత్తకాయ: గండేరా	23,000
గటగట	22,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	19,000-21,000
కొత్త (పచ్చి) కాయ	16,000-17,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	120-00
రిటైల్ లైవ్	147-00
డ్రెస్డ్	228-00
స్కిన్‌లెస్	257-00

శ్రీవారి ఆర్జిత సేవలు పునఃప్రారంభం

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీవారి ఆర్జిత సేవలు, నిత్యార్జిత కల్యాణాలు, అష్టోత్తర పూజలు పునఃప్రారంభమయ్యాయి. స్వామి బ్రహ్మోత్సవాలు సందర్భంగా గత నెల 29 నుంచి ఈనెల 6 వరకు సేవలను రద్దు చేశారు. సోమవారం ఐశ్వర్య లక్ష్మీవేంకటేశ్వర హోమం, గోపూజ, అష్టోత్తర శతనామావళి, కల్యాణం తదితర కార్యక్రమాలు కనుల పండువగా జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈవో సూర్యచక్రధరరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



పూజలు చేస్తున్న అర్చకస్వాములు

నేటి నుంచి కార్తిక మాసోత్సవాలు

కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి, అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామి ఆలయాల వద్ద మంగళవారం (10వ తేదీ) నుంచి కార్తిక మాసోత్సవాలు ప్రారంభించనున్నట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. సాయంత్రం ఆకాశదీపం వెలిగించి ఉత్సవాలు ప్రారంభిస్తామన్నారు. 21న గోదావరిలో శ్రీవారి తెప్పోత్సవం, 24న కార్తిక పౌర్ణమి సందర్భంగా జ్వాలాతోరణం, గ్రామోత్సవం కార్యక్రమాలు ఉంటాయని ఈవో సూర్యచక్రధరరావు తెలిపారు.

బోట్లు వెలికితీత



అంతర్వేది మినీ హార్బర్‌లో క్రేన్ సాయంతో ఇలా..

అంతర్వేది, న్యూస్‌టుడే: తుపాను ప్రభావంతో సఖినేటిపల్లి మండలం అంతర్వేది పల్లిపాలెం మినీ ఫిషింగ్ హార్బర్‌లో మునిగిపోయిన బోట్లను రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రేన్ల సాయంతో బయటకు తీశారు. స్థానిక మత్స్యకారుల బోట్లతో పాటు ఉప్పాడ, కాకినాడ, విశాఖపట్నం, అనకాపల్లి, మచిలీపట్నం తదితర ప్రాంతాలకు చెందిన మత్స్యకారుల బోట్లు అర్నబ్ తుపానుకు ఛిద్రమై నీటిలో మునిగిపోయాయి. వాటిని బయటకు తీసేందుకు రిలయన్స్ ఫౌండేషన్ క్రేన్లను సమకూర్చింది. అయితే బోట్ల మరమ్మతులకు సైతం రిలయన్స్ ఫౌండేషన్ చేయూత ఇవ్వాలని మత్స్యకారులు కోరుతున్నారు.

92.7 FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact **9000180626, 9989993175**

రైతేరాజు

శీతాకాలం.. చేపల సాగులో జాగ్రత్తలు

న్యూస్‌టుడే, ఉప్పలగుప్తం

శీతాకాలం ఆక్వా సాగులో సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే వ్యాధుల బారి నుంచి చేపలను రక్షించవచ్చని ఉప్పలగుప్తం మత్స్య అభివృద్ధి అధికారి బి.హేమానంద్‌కుమార్ సూచిస్తున్నారు.

ఇవీ సూచనలు..

☛ చెరువులో ఎల్లప్పుడూ 6 అడుగుల మేర నీరు ఉండేలా చూసుకోవాలి. ☛ ఉష్ణోగ్రతలు 15 డిగ్రీల కంటే తగ్గితే బోరు నీటిని తోడుకుంటే వెచ్చగా ఉండి చేపల ఎదుగుదలకు దోహదం చేస్తుంది. ☛ అధిక సాంద్రతతో సాగు చేపట్టే రైతులు ఏరియేటర్ల సంఖ్య పెంచుకుంటే మంచిది. ఈ సౌకర్యం లేనివారు డీజిల్ ఇంజిన్ల సాయంతో చెరువు నీటిని రీసర్క్యులేషన్ చేయడం లేదా మంచినీటిని తోడుకోవడం ద్వారా ప్రాణవాయువు శాతాన్ని పెంచుకోవచ్చు. ☛ ఈ కాలంలో మేతను ఎక్కువగా తీసుకోలేవు. అవసరాన్ని బట్టి 25-70 శాతం మేర తగ్గించాలి. ఉష్ణోగ్రత 10 డిగ్రీల కంటే తగ్గితే మేత, ఎరువులు ఇవ్వకపోవడం మంచిది. ఉదయం 10 గంటల తర్వాత మాత్రమే ఇవ్వాలి. ☛ నీటిలో పీహెచ్ స్థాయి 7.5 నుంచి 8.5 మధ్యలో ఉండాలి.



చెరువులో చేపల పట్టుబడి

వ్యాధుల నివారణ ఇలా..

చేపలకు ఫంగస్, బ్యాక్టీరియా, పరాన్నజీవుల వ్యాధులు సోకుతాయి. ఎకరాకు 25 కిలోల వ్యవసాయ సున్నం చల్లి నీటిని శుద్ధి చేసుకోవాలి. ఫంగస్ నివారణకు ఎకరాకు కిలో పొటాషియం పర్మాంగనేట్‌ను నీటిలో కలిపి చల్లాలి. ఫిన్‌రాట్, గిల్‌రాట్, టేల్‌రాట్ వ్యాధులకు ఎకరాకు 25 కిలోల ఉప్పు, 400 మి.లీ. సిఫాక్స్‌ను వాడాలి. ఆర్గ్యులస్(పేను) వ్యాధి నివారణకు 12 మి.లీ. డెల్టామైత్రిన్‌ను 10 లీటర్ల నీటిలో కలిపి చల్లాలి.

పసుపులో సస్యరక్షణ చర్యలు

మీ కోసం

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: పసుపు పంటకు ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో రైతులు తగు జాగ్రత్తలు పాటించాలని ఆత్రేయపురం ఉద్యానశాఖాధికారి కోటేశ్వరరావు సూచించారు. నీరు ఎక్కువ రోజులు నిల్వ ఉండటం వల్ల వేర్లకు గాలి, సూర్యరశ్మి అందక ఎర్రబారడంతో పాటు తెగుళ్లు సోకి కుంచించుకుపోయి చనిపోయే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో కాలువలు ఏర్పాటు చేసుకుని బయటకు పోయేలా చూసుకోవాలి. ఆ అవకాశం లేకపోతే కాపర్ ఆక్సీక్లోరైడ్(బ్లైటాక్స్) లీటరు నీటికి 2 మి.లీ. కలిపి చల్లుకోవాలి.

☛ దుంపకుళ్లు తెగులు లక్షణాలు కనిపిస్తే లీటరు నీటికి 2 గ్రాములు రిడోమిల్ ఎంజడ్ లేదా 3 గ్రాముల క్యాప్టాన్, అజోక్సీస్ట్రోబిన్-ఎ 0.1 శాతం, ఆప్రోన్-ఎ 0.1 శాతం, అలైట్-ఎ 0.1 శాతం వంతున కలిపి మొదళ్లు తడిసేలా పిచికారీ చేయాలి. లేదా మెటలాక్సిన్ లేదా థయోఫినేట్ మిథైల్‌ను లీటరు నీటికి 2 మి.లీ. కలిపి వేసుకోవాలి.

☛ దుంపఈగ మొక్క కాండాన్ని తొలిచి అంతర్గతంగా తింటూ మలినాలను బయటకు పంపిస్తుంది. దీనిద్వారా ఆకులపై రంధ్రాలు ఏర్పడతాయి. నివారణకు ప్రొఫినోఫాస్ లేదా ట్రైఫొనిల్ 1.5 నుంచి 2 మి.లీ. వరకు లీటరు నీటికి కలిపి మొదళ్ల వద్ద వేయాలి. ☛ కీటక నివారణకు 10 కిలోల 3జీ కార్బోఫ్యూరాన్ గుళికలు వేసుకోవడంతో పాటు ఎకరాకు 5 కిలోల వేప పిండి తోటలో చల్లుకోవాలి. ☛ ఆకుమచ్చ తెగులు సోకితే ఆకులపై చిన్నచిన్న పసుపు రంగు మచ్చలు ఏర్పడతాయి. క్రమేణా పెద్దవై ఆకులు మాడిపోయి పంట రేణింపు ఉండదు. నివారణకు లీటరు నీటికి ఒక మి.లీ. ప్రొపికోనజోల్ పిచికారీ చేసుకుంటే మంచి ఫలితాలు కనిపిస్తాయి.



ఆత్రేయపురంలోని పసుపు తోట

కొబ్బరిలో మొదలు కుళ్లు తెగులు

నల్లజర్ల, న్యూస్‌టుడే: కొబ్బరి చెట్లలో మొదలు కుళ్లు వ్యాధి క్యాన్సర్ వంటిదని, దీన్ని ప్రారంభ దశలోనే గుర్తిస్తే సమగ్రంగా అరికట్టొచ్చని నల్లజర్ల మండల ఉద్యానశాఖాధికారిణి బబిత పేర్కొన్నారు.

తొలి దశను ఎలా నిర్ధారించాలి..

1-2 ఆకులు పసుపు రంగులోకి మారడం, మచ్చలు ఏర్పడటం, మొదలు కింద 2-3 అడుగుల వద్ద ఎర్రటి-గోధుమ రంగు జిగురు కారడం తదితర లక్షణాలు కనిపిస్తాయి. ముందుగా కారుతున్న మచ్చను శుభ్రం చేయాలి. ట్రైడెమోర్ఫ్ 80 శాతం, కాలిక్సిన్ 3 మి.లీ., 25 మి.లీ. నీటితో బోర్డో పేస్ట్‌లో కలిపి చెట్టు మొదలు 4 అడుగుల మేర పూయాలి. వ్యాధి సోకిన వేర్లను తొలగించి కాల్చివేయాలి. పక్కన ఉన్న ఆరోగ్యకరమైన చెట్లకు ముందు జాగ్రత్తగా వేపపిండి 5 కిలోలు, ట్రైకోడెర్మా 50 గ్రా. కలిపి బోర్డో ద్రావణం 20 లీటర్లతో కలిపి వేయాలి. తద్వారా తెగులు వ్యాప్తిని అరికట్టొచ్చు.

ఉద్యాన పంటలను రక్షించుకుందాం



రైతులకు సూచనలిస్తున్న వ్యవసాయాధికారులు

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: వరుస తుపాన్లు, వరదలతో ముంపునకు గురైన ఉద్యాన పంటలను రక్షించుకునేందుకు చేపట్టాల్సిన చర్యలను గొల్లప్రోలు ఉద్యానశాఖాధికారి వై.సోమరాజశేఖర్ వివరించారు. ☛ అరటి పంటపై సిగటోకా ఆకుమచ్చ తెగులు లక్షణాలు కనిపిస్తే నివారణకు ప్రొపికోనజోల్ 25 శాతం ఒక మిల్లీలీటరు మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. ☛ బొప్పాయిలో కాండం, వేరుకుళ్లు లక్షణాలు ఉన్నప్పుడు మెటలాక్సిన్ 8 శాతం, మాంకోజెబ్ 64 శాతం మందు 2 గ్రాములు లీటరు నీటికి కలిపి మొదళ్లు తడిసేలా చల్లాలి. ఆకుమచ్చ లేదా ఆంత్రాక్నోస్ లక్షణాలు కనిపిస్తే కాపర్ఆక్సీక్లోరైడ్ 50 శాతం మందు 3 గ్రాములు లీటరు నీటికి కలిపి అందించాలి. ☛ బంతి మొక్కల్లో ఆకుమచ్చ, పూలకుళ్లు లక్షణాలు కనిపిస్తే హెక్సాకోనజోల్ కాని జైనెబ్ ఆధారిత శిలీంద్ర నాశకాన్ని తగిన మోతాదులో వేయాలి. ☛ చామంతిలో ఆకుమచ్చ లక్షణాలు కనిపిస్తే కార్బండిజం 50 శాతం మందు ఒక గ్రాము లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. బూజుతెగులుకు వెట్టబుల్ సల్ఫర్ 80 శాతం మందు 2 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

తెలుసుకుందాం..

రైతు సోదరులారా! క్వాలిటీ నర్సరీ వారి నాణ్యమైన హైబ్రిడ్ & E.C.T. మేలురకమైన కొబ్బరి మొక్కలు మరియు అన్నిరకముల పండ్ల మొక్కలు అన్ని సైజుల్లో లభించును.

క్వాలిటీ నర్సరీ

ప్రో॥ యం.ముక్తేశ్వరరావు

B.O.: బోడసకుర్రు, సెల్: 98663 44582
B.O.: వేమగిరి, సెల్: 94410 90497
B.O.: ద్వారపూడి, సెల్: 94410 90552
H.O.: K.అగ్రహారం, అమలాపురం, E.G.Dt.,
Cell: 98481 36617, 94915 73475

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి : పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం – 530003.
Ph : 0891 - 2739126, Mobile : 98482 49289, E-mail: sbi.10077@sbi.co.in

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ జి. నాగేశ్వరరావు, మొబైల్ నెం.97045 57261

Appendix – IV – A
[See Proviso to rule 8(6)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి **ఋణగ్రహీత:** మెస్సర్స్ గీతాంజలి ఫిల్లింగ్ స్టేషన్, ప్రొప్రయిటర్: శ్రీ మొనువర్తి శ్రీనివాస్ (ఋణగ్రహీత మరియు హామీదారు), డి.నెం.1-138, ఎస్సార్ పెట్రోల్ బంకు, అల్లవరం గ్రామం, అల్లవరం మండలం, తూర్పుగోదావరి జిల్లా-533217. శ్రీమతి మొనువర్తి మంగాదేవి (హామీదారు), భర్త: శ్రీ మొనువర్తి శ్రీనివాస్, డి.నెం.1-138, అల్లవరం గ్రామం, అల్లవరం మండలం, తూర్పుగోదావరి జిల్లా-533217. వారు **డిమాండ్ నోటీసు** ప్రకారం **తేది.07-04-2021** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము **రూ.1,77,91,187/-** (అక్షరాల ఒక్క కోటి డెబ్భై ఏడు లక్షల తొంభై ఒక్క వేల నూట ఎనభై ఏడు రూపాయలు మాత్రమే) మరియు **ప్రస్తుత బకాయి మొత్తము తేది.07.11.2026 నాటికి రూ.2,23,83,945/-** (అక్షరాల రెండు కోట్ల ఇరవై మూడు లక్షల ఎనభై మూడు వేల తొమ్మిది వందల నలభై ఐదు రూపాయలు మాత్రమే) + **తేది: 08.11.2026** నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి వారిచే **భౌతిక స్వాధీనత** పరుచుకోబడిన బ్యాంక్ తనఖాలో ఉన్న దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" "అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతిపై" తేది.27-11-2026న** విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారులకు ఇందుమూలముగా సూచించటమైనది.

బిడ్డర్లు వేలం తేదీకి ముందే **https://baanknet.com/eauction-psb/x-login** లో అనుసరించే విధానం ప్రకారం, అవసరమైన KYC పత్రాలు మరియు రిజిస్ట్రేషన్ ఫీజును సమర్పించి, అదే లింక్ **https://baanknet.com/eauction-psb/x-login** ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలి.

బహిరంగ ఇ-వేలం తేదీ & సమయం : 27-11-2026, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు (ప్రతీ బిడ్‌కు 10 ని॥ల అపరిమిత పొడిగింపుతో)

ఆస్తుల వివరములు	రిజర్వు ధర (రూ.)	ధరావత్తు ధర (రూ.)	బిడ్ పెంపుదల (రూ.)	తనిఖీ తేది మరియు సమయం
ఆస్తి నెం-1: శ్రీమతి మొనువర్తి మంగాదేవి, భర్త: శ్రీ ఎమ్. ఆదినారాయణ చౌదరి గారిచే తనఖా పెట్టబడిన స్థిరాస్తి: తూర్పు గోదావరి జిల్లా, అల్లవరం సబ్ రిజిస్ట్రీ, అల్లవరం మండలం, అల్లవరం గ్రామం, అల్లవరం గ్రామ పంచాయితీ, ఆర్‌యస్ నెం.304/2లోని మొత్తం ఎ.5.95 సెంట్ల విస్తీర్ణంలో ఎ.0.77 సెంట్లు లేదా 3,726.8 చ॥గ॥ల ఖాళీ స్థలం అన్ని ఈజిమెంటరీ హక్కులు, నీరు, వనరులు మొ॥ వాటితో గల యావత్తు ఆస్తి రిజిస్టర్డు డాక్యుమెంట్ నెం.990/2006, తేది.08-11-2006 ప్రకారం శ్రీమతి మొనువర్తి మంగా దేవి, భర్త: శ్రీ యం.ఆదినారాయణ చౌదరి గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు:** మొనువర్తి శ్రీనివాస్, మొనువర్తి చిన వీరాస్వామి గార్ల భూమి, **ఉత్తరం** : మొనువర్తి సూర్యనారాయణ గారి భూమి, **పడమర:** మొనువర్తి ఆదినారాయణ చౌదరి గారి భూమి, **దక్షిణం** : యల్లమెల్లి శంభో చంద్రబోస్ గారి భూమి.	60,00,000/-	6,00,000/-	20,000/-	11-11-2026 నుండి 26-11-2026 వరకు, ఉ॥10 గం॥ల నుండి సా॥ 04. గం॥ల వరకు
ఆస్తి నెం-2: శ్రీ మొనువర్తి శ్రీనివాస్, తండ్రి : శ్రీ ఎమ్. ఆదినారాయణ చౌదరి గారిచే తనఖా పెట్టబడిన స్థిరాస్తి: తూర్పు గోదావరి జిల్లా, అల్లవరం సబ్ రిజిస్ట్రీ, అల్లవరం మండలం, అల్లవరం గ్రామం, అల్లవరం గ్రామ పంచాయితీ, ఆర్‌యస్ నెం.304/2లోని మొత్తం ఎ.1.04 సెంట్లు లేదా 5,033.6 చ॥గ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం అందు క్రింది మరియు మొదటి అంతస్తులతో కూడిన ఆర్‌సిసి రూఫ్ నివాస భవనం అన్ని ఈజిమెంటరీ హక్కులు, నీరు, వనరులు మొ॥ వాటితో గల యావత్తు ఆస్తి రిజిస్టర్డు డాక్యుమెంట్ నెం.298/2001, తేది.06-06-2001 ప్రకారం శ్రీ మొనువర్తి శ్రీనివాస్, తండ్రి: శ్రీ యం.ఆదినారాయణ చౌదరి గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు:** దేవగుప్తం రోడ్డు, **దక్షిణం:** గవర్నమెంట్ స్థలం, **పడమర:** గవర్నమెంట్ స్థలం, **ఉత్తరం:** మొనువర్తి చిన వీరాస్వామి గారి భూమి.	2,02,00, 000/-	20,20,000/-	20,000/-	11-11-2026 నుండి 26-11-2026 వరకు, ఉ॥10 గం॥ల నుండి సా॥ 04. గం॥ల వరకు

ఎన్‌కంబరెన్స్ (జంఝాటములు): అధీకృత అధికారి యొక్క ఉత్తమ జ్ఞానం మరియు సమాచారం మేరకు, బ్యాంకుకు ఎటువంటి ఎన్‌కంబరెన్స్ ఉన్నట్లు నివేదించబడలేదు. బిడ్ సమర్పించడానికి ముందే, వేలానికి ఉంచిన ఆస్తుల ఎన్‌కంబరెన్స్, టైటిల్ (యాజమాన్య హక్కులు) మరియు సదరు ఆస్తిపై ప్రభావం చూపే క్లెయిమ్‌లు/ హక్కులు / బకాయిల గురించి వేలంలో పాల్గొనబోయే బిడ్డర్లు స్వంతంగా స్వతంత్ర విచారణలు చేసుకోవాలి. ఈ ఇ-వేలం ప్రకటన బ్యాంకు యొక్క ఎటువంటి నిబద్ధతను గానీ లేదా ప్రాతినిధ్యాన్ని గానీ కలిగి ఉండదు మరియు కలిగి ఉన్నట్లు పరిగణించబడదు. బ్యాంకుకు తెలిసినా లేదా తెలియకపోయినా, ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో వచ్చే అన్ని ఎన్‌కంబరెన్స్‌తో కలిపి ఈ ఆస్తులు విక్రయించబడుతున్నాయి. ఎలాంటి మూడవ పక్షం (మూడవ పార్టీ) క్లెయిమ్‌లు/హక్కులు / బకాయిలకు అధీకృత అధికారి లేదా సెక్యూర్డ్ క్రెడిటార్‌లు ఏవిధంగానూ బాధ్యత వహించదు. TDS / GST / ఇతర పన్నులను కొనుగోలుదారుడే భరించాలి. అలాగే వర్తించే స్టాంప్ డ్యూటీలు / అదనపు స్టాంప్ డ్యూటీ / బదిలీ ఛార్జీలు, ఫీజు మొదలైనవాటిని, మరియు అన్ని రకాల చట్టబద్ధమైన / చట్టబద్ధంకాని బకాయిలు, పన్నులు, రేట్లు, అసెస్మెంట్ ఛార్జీలు, ఫీజులు మొదలైన వాటిని కూడా కొనుగోలుదారుడే భరించాల్సి ఉంటుంది.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క వెబ్ సైట్ : **www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices**లో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ **M/s. PSB Alliance & M/s. Baanknet** యొక్క ఇ-వేలం పోర్టల్ : **https://baanknet.com/eauction-psb/x-login** & **https://baanknet.com** & **టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 – 8291220220, Mail ID : support.baanknet@psballiance.com**ను లేదా **CM/Case Lead Officer : 97045 57261 & City Case Officer : 98482 49289** వారిని సంప్రదించవచ్చును.

ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ **రూ.50,00,000/-** (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై **TDS @ 1%** వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/ కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలలో ఏది ఎక్కువైతే దానిలో **1% TDS** ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ **TDS** సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.

తేది:07-11-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా